నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

గురువారం 19 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 19, 2023 | VIKARABAD

### సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం

సీఎం కేసీఆర్ భారీగా పింఛన్లు ఇస్తూ దివ్యాంగులను అక్కున చేర్చుకుంటు న్నారు. సమైక్య రాష్ట్రంలో కేవలం రూ.200 పింఛనే అందేది. కానీ, కేసీఆర్ సీఎం కాగానే.. దివ్యాంగులకు ఏకంగా రూ.1500 పింఛన్ ఇచ్చిన్రు.. ఆ తరువాత రూ.3000 చేసిన సీఎం సారు.. మరోమారు పెంచి ప్రస్తుతం రూ.4016 ఇస్తున్నారు. మళ్లీ గెలిచినంక దివ్యాంగుల పింఛన్‌ను రూ.6016లకు పెంచుతామని చెప్పిన సీఎం కేసీఆర్ సార్‌కు రుణపడి ఉంటాం.

**- జానం రాములు, బుద్దారం, పెద్దేముల్ మండలం**



మన కోసం మ్యానిఫెస్టో

ఎలక్షన్ ఎక్స్‌ప్రెస్..

# గులాబీ జోరు



తాండూరు : గొట్లపల్లిలో మాట్లాడుతున్న ఎంపీ రంజిత్‌రెడ్డి, చిత్రంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్‌రెడ్డి



వికారాబాద్ :పులుమద్దిలో మాట్లాడుతున్న వికారాబాద్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆనంద్



గండీడ్ : మాట్లాడుతున్న పరిగి ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి మహేశ్‌రెడ్డి

**ప్రచారాన్ని హోరెత్తిస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులు**

**సమావేశాలు, సభలు, భారీ ర్యాలీల నిర్వహణ**

**అడుగడుగునా ప్రజల నీరాజనం.. కారు గుర్తుకే మా ఓటు అంటూ నినాదాలు..**

**బీఆర్‌ఎస్‌లోకి కొనసాగుతున్న చేరికలు..**

**బీఆర్‌ఎస్ అభ్యర్థులు** ప్రచారంలో దూసుకుపోతున్నారు. భారీ ర్యాలీలు, కార్యకర్తలు, నాయకులతో సమావేశాలు, సభలు నిర్వహిస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. స్థానికంగానే ఉంటూ పల్లె, పట్టణం అనే తేడా లేకుండా తిరుగుతున్నారు. గడప గడపకూ వెళ్తూ ఓటర్లతో మమేకమవుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. బీఆర్‌ఎస్ సర్కారు తొమ్మిదిన్నరేండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. అభ్యర్థులకు ప్రజలు హారతులిచ్చి ఘనస్వాగతం పలుకుతున్నారు. బీఆర్‌ఎస్ మద్దతుగా మహిళలు బోనాలు, బతుకమ్మలతో ప్రచారంలో పాల్గొంటున్నారు. అడుగడుగునా జనం ఎదురొచ్చి 'మా ఓటు.. కారుగుర్తుకేనంటూ' హామీ ఇస్తున్నారు. ఆయా ప్రాంతాలకు వెళ్లిన ఎమ్మెల్యేల సమక్షంలో స్థానిక కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారు. అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న బీఆర్‌ఎస్ వెంటే ఉంటూ మరోసారి గెలిపించుకుంటామని పలువురు బీఆర్‌ఎస్‌లో చేరిన వారు శపథం చేస్తున్నారు.

-న్యూస్ నెట్‌వర్క్, (నమస్తే తెలంగాణ)



వికారాబాద్ : నారాయణపూర్‌లో ప్రచార ర్యాలీ

సెంటర్ స్ప్రెడ్‌లో..

# కొండంత ఆసరా

**ఆపన్నులను ఆదుకుంటున్న సర్కారు పింఛన్లు**

**సీఎం కేసీఆర్ పాలనలో భారీగా పెరిగిన పింఛన్లు**

**మరోసారి పెంచుతామని మ్యానిఫెస్టోలో వెల్లడి**

**ఆసరా పింఛన్లు రూ.5016, దివ్యాంగులకు రూ.6016 వరకు పెంపునకు హామీ**

**వెల్లువెత్తుతున్న హర్షం.. మరోసారి బీఆర్‌ఎస్‌ను గెలిపించుకుంటామంటున్న లబ్ధిదారులు**

సీఎం కేసీఆర్ విడుదల చేసిన మ్యానిఫెస్టోకు ప్రజలు ఫిదా అవుతున్నారు. అన్ని వర్గాలకు పెద్దపీట వేయడంపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా అసహాయకులకు ఆసరాగా నిలుస్తున్న పింఛన్లను మరోసారి పెంచుతామని ప్రకటిస్తూ మ్యానిఫెస్టోలో చేర్చడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. ఇప్పటికే పలుమార్లు పింఛన్లను పెంచిన కేసీఆర్.. మరోసారి పెద్ద మనస్సు చేసుకోవడాన్ని కొనియాడుతున్నారు. ఆయా రకాల పింఛన్లను రూ.5016లకు, దివ్యాంగుల పింఛన్‌ను రూ.6016 వరకు పెంచుతామని హామీనివ్వడంపై ప్రజలు జేజేలు పలుకుతున్నారు. కారు గుర్తుకు ఓటేసి మరోసారి బీఆర్‌ఎస్‌ను గెలిపించుకుంటామని చెబుతున్నారు.

–వికారాబాద్, అక్టోబర్ 18
(నమస్తే తెలంగాణ)



# బీఆర్‌ఎస్‌తోనే ప్రజా సంక్షేమం

**2018కి ముందు కొడంగల్ ఎడారి.. నేడు కోట్లాది నిధులతో నియోజకవర్గ అభివృద్ధి**

**నరేందర్‌రెడ్డి గెలుపు ఖాయం**

**కాంగ్రెస్ గెలిచేదిలేదు.. 6 హామీలు నెరవేర్చేదిలేదు..**

**మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి